# సెప్టెంబరు 6 నుంచి 2011 గ్రూపు-1 పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించి 2011 గ్రూపు-1 నోటిఫికేషన్ మెయిన్స్ పరీక్షల్ని మరోసారి నిర్వహించనున్నారు. సెప్టెంబరు 6 నుంచి 17 వరకు పరీక్షలు జరుగుతాయని ఏపీపీఎస్సీ బుధవారం ప్రకటించింది. ప్రిలిమ్స్ ప్రశ్నపత్రంలో తప్పులు దొర్లినందున మళ్లీ ప్రధాన పరీక్షల్ని నిర్వహించి నియామకాల్ని మూడు నెలల్లోగా చేపట్టాల్సిందేనని సుప్రీంకోర్టు గతనెలాఖరున స్పష్టంచేసింది. ఈ మేరకు సెప్టెంబరు 6వ తేదీన జనరల్ ఇంగ్లిష్, 8న పేపరు-1 జనరల్ ఎస్సే, 10న పేపరు-2 చరిత్ర, భారత రాజ్యాంగం, 13న పేపరు-3 భారత ఆర్థికవ్యవస్థ, ఏపీ ఆర్థికవ్యవస్థ, 15న పేపరు - 4 సైన్స్ అండ్ టెక్నాలజీ, 17న పేపరు-5 డేటా అప్రిసియేషన్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ పరీక్షలు జరుగుతాయని ఏపీపీఎస్సీ వెల్లడించింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం గతంలో అభ్యర్థులు రాసిన సిలబస్‌ను అనుసరించి పరీక్షలు జరపాల్సి ఉంది. దీనికి తగిన విధంగానే సిలబస్‌ను వెబ్‌సైట్‌లో పెట్టారు. అయితే.. పేపరు-5 సిలబస్ పూర్వ నోటిఫికేషన్లకు సంబంధించినదని అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఏపీపీఎస్సీ అధికారులవద్ద ప్రస్తావించగా అందులో వాస్తవంలేదన్నారు.